గుంటూరు వార్త

# గుంటూరులో అగ్నికీలలు

**గుంటూరు మే 21 ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరులోని మహాత్మ గాంధీ ఇన్నర్ రింగు రోడ్డులో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ భయభ్రాంతులకు గురై ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సకాలంలో అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది



అగ్నిప్రమాదానికి అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దట్టంగా పొగ అలుముకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు దగ్ధమయ్యాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. పైపులు తగలబడి మంటలు ఎగిసిపడటంతో స్థానికులు మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో అక్కడ ఉన్న డ్రైనేజీ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. గుంటూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిమిత్తం తీసుకువచ్చిన డ్రైనేజీ పైపులను గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో నిలవ చేశారు. అధిక ఉష్ణోగ్రత వల్ల ప్రమాదం జరిగిందా లేక ఎవరైనా కావాలనే నిప్పు పెట్టారా అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**గుంటూరు విద్య మే 21 ప్రభాతవార్త :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం నుండి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 52 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం ప్రథమ ఇంటర్ విద్యార్థులకు జరిగిన పరీక్ష కు జనరల్ కోర్సు విద్యార్థులు 4335 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 3993 మంది హాజరయ్యారు .341 మంది గైర్హాజరయ్యారు .ప్రథమ సంవత్సర ఒకేషనల్ కోర్స్ విద్యార్థులు 164 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 150 మంది హాజరయ్యారు . 14 మంది గైర్హాజరయ్యారు .మధ్యాహ్నం జరిగిన ద్వితీయ ఇంటర్ పరీక్షలకు జనరల్ కోర్సులకు సంబంధించి 1857 మంది హాజరు కావలసి ఉండగా 16 04 మంది హాజరయ్యారు. 253 మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు 164 మంది హాజరు కావలసి ఉండగా 150 మంది హాజరయ్యారు .14 మంది గైర్హాజరయ్యారు .మొత్తంగా ప్రథమ సంవత్సర పరీక్షలకు 4499 మంది హాజరు కావాల్సి ఉండగా 4143 మంది హాజరయ్యారు. 355 మంది గైరు హాజరయ్యారు. ద్వితీయ సంవత్సర కోర్సులకు 2021 మంది హాజరు కావాల్సి ఉండగా 1754 మంది హాజరయ్యారు. 267 మంది గైరు హాజరయ్యారు. ఆకస్మిక తనిఖీ బృందాలు విస్తృతంగా ఆయా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశాయి.

# జగన్ ది అవగాహనారాహిత్యం : మంత్రి నాదెండ్ల విమర్శ

**తెనాలి మే21(ప్రభాతవార్త):** మిడిమిడి జ్ఞానం, అరకొర సమాచారంతో జగన్ మాట్లాడటం మానుకోవాలని, కష్టించిన డబ్బుతో ప్రజా పర్యటనలు చేస్తున్న పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని, తెనాలి శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ



మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ హయాంలో హెలికాప్టర్ల కోసమే రూ.222 కోట్ల ప్రజాధనం ఖర్చు అయిందని, మావిగన్ అని జగన్ అంటే జనం నవ్వుకుంటున్నారన్నారు. అధికారంలో ఉన్నపుడు అమరావతి రైతుల ఉసురు తీశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై జగన్ అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ ఖండిస్తోందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఉండవల్లి నుంచి సచివాలయానికి ఐదు కిలోమీటర్ల దూరానికే హెలికాప్టర్ వినియోగించిన మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కు ఇంధన పొదుపు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. కష్టార్జిత సొమ్ముతో ప్రజా పర్యటనలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం తగదన్నారు. మావిగన్ పేరుతో ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని, ఆ వ్యాఖ్యలను ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రైతులను ఇబ్బందులకు గురిచేసి, వారి ఆవేదనకు కారణమైన జగన్ ఇప్పుడు అదే తరహా వ్యాఖ్యలతో రాజకీయ లాభం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. కనీస అవగాహన లేకుండా మిడిమిడి జ్ఞానం, అరకొర సమాచారంతో మాట్లాడటం మానుకోవాలని సూచించారు. దీపం 2 పథకం గురించి మాట్లాడుతూ, రాష్ట్రంలో గ్యాస్ కనెక్షన్లు, లబ్ధిదారుల వివరాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. 2024 నవంబరు నుంచి పథకం అమలులో ఉందని, ఇప్పటికే నాలుగు విడతలుగా కోట్ల రూపాయల సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఐదో విడతలో కూడా లక్షలాది మంది సిలిండర్లను రాయితీపై పొందుతున్నారని చెప్పారు. పథకాన్ని పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తున్నామని వివరించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై వచ్చిన విమర్శలను ఖండిస్తూ, రాష్ట్రంలోని పాఠశాలలు, వసతి గృహాల్లో డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేస్తున్న పథకంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. బీపీటీ, సోనామసూరి రకాల సూపర్ ఫైన్ బియ్యాన్ని సరఫరా చేస్తూ, రైతులకు గౌరవం కల్పించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి బియ్యం సంచిపై రైతుల వివరాలతో క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతుల త్యాగాన్ని గుర్తించకుండా మధ్యాహ్న భోజన నాణ్యతపై విమర్శలు చేయడం తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి హోదాలో బాధ్యతతో మాట్లాడాలని, లేకపోతే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

# బియిడి లెక్చరర్‌ల నియామకంపై గవర్నర్‌కు పిర్యాదు..!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే21, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలో బియిడి కళాశాలల్లో కొత్తగా లెక్చరర్‌ల నియామకంపై గవర్నర్‌కు పిర్యాదు చేయనున్నట్లు వైఎస్ఆర్‌సిపి ఏఎన్‌యు ఇన్‌చార్జ్ డా. పంతగాని రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్సిటీ పరిధిలో ఉన్న బియిడి కళాశాలల్లో కన్వీనర్ కోటటీ మినహా మిగిలిన అడ్మిషన్లను ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి అడ్మిషన్లు ఇస్తున్నారని ఆరోపించారు. దీనిద్వారా ఇక్కడ అడ్మిషన్లు తీసుకున్న రాష్ట్రేతర విద్యార్థులు తరగతులకు హాజరు అవసరం లేదనే నోటిమాట అగ్రిమెంట్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కళాశాలల్లో తరగతులు లేవుకాబట్టి అక్కడ పనిచేసే లెక్చరర్‌లతో తమకు పనిలేదని వారిని తొలగిస్తున్నట్లు సమాచారం. అయితే బియిడి కళాశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలు కళాశాలల్లో లెక్చరర్‌లు ఉండాలనే నిబందనను పరిగణలోకి తీసుకుని తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారిని నియమించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే అక్కడి వారి ఆధార్, విద్యా అర్హత సర్టిఫికెట్‌లు మాత్రం జిరాక్స్ కాపీలతేనే పనిచేసేందుకు వర్సిటీ నియమించిన ఇన్‌స్పెక్షన్ కమిటీ పావులు కదిపిందని తద్వారా రూ.లక్షలు చేతులుమారాయని రమేష్ ఆరోపించారు. ఇందుకు వర్సిటీలో వివాదస్పద ఆచార్యునిగా పేరొందిన ఒకరు చక్రం తిప్పారని పేర్కొన్నారు. 62ఏళ్ళు నిండినవారిని లెక్చరర్‌లుగా నియమించడం, అన్ని అర్హతలున్న దళిత, కాపు సామాజిక వర్గాలకు చెందిన లెక్చరర్‌లను



తొలగించడం సరికాదని ఈ విషయాలను గవర్నర్‌కు, ఉన్నత విద్యాశాఖకు పిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. బియిడి తీరు ఏఎన్‌యును అబాసుపాలు చేస్తుండటంపై ఉన్నతాధికారులు సైతం నిద్రాణంలో ఉండటం బాధాకరమన్నారు. రమేష్ చేసిన ఆరోపణలపై సిడిసి డీన్‌గా ఉన్న ఆచార్య రవికుమార్‌ను సంప్రదించగా ఆయన అందుబాటులో లేరు.

# రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే21, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలో బి.టెక్ 3/4 మొదటి, రెండవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు విడుదల చేశారు. ఈ పరీక్షలు ఈ ఏడాది డిసెంబరులో జరిగాయని పేర్కొన్నారు. వర్సిటీ అధికారిక వెబ్‌సైట్ నుంచి ఫలితాలు పొందవచ్చునని సూచించారు.

# వర్షాకాలానికి సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

**గుంటూరు, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి :** వర్షాకాలానికి సన్నద్ధం కావాలని ఎక్కడ ముంపు జరగరాదని జలవనరుల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ ఆదేశించారు.



జలవనరుల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాలంలో ఏ ప్రాంతము ముంపుకు గురికారాదని అన్నారు. అన్ని చానల్స్ క్రింద ఉన్న కాలువల పూడికలు తీయాలని తొలగించాలని, నిర్వహణ పనులు అన్నిటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కొండవీటి వాగు ప్రవాహం పరిస్థితులను నియంత్రించుటకు అనుగుణంగా డీపీ ఆర్ లను తయారు చేయాలని స్పష్టం చేశారు. పెదనందిపాడు రహదారి నీటి ముంపుకు గురి కావడం జరుగుతుందని, నల్లమడ వాగు పనులు పూర్తిస్థాయిలో చేపట్టకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పీకల వాగు, గుంటూరు ఛానల్ తదితర ఛానల్ ల క్రింద పనులను పక్కాగా చేపట్టి వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహం జరగాలని, ఎక్కడ అధిక స్థాయిలో ప్రవాహం లేదా నీటి నిలువ ఉండడం గానీ జరగరాదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న జలధార పనులకు అనుసంధాన మార్గాలను కూడా గుర్తించి గొలుసు కట్టు చెరువులకు నీటిని మళ్లించే మార్గాలను కూడా అన్వేషించాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఢిల్లీలో అరుదైన గౌరవం

### ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలిసిన గుంటూరు పశ్చిమ విద్యార్థులు

**గుంటూరు, మే 21,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఢిల్లీలో భారత చేర్చే అత్యంత శక్తివంతమైన సాధనమని, జాతీయ ప్రగతికి విద్య ప్రధాన బలం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే దేశ భవిష్యత్తును మార్చగలరని పేర్కొన్నారు. ఎంపీలు,



ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విమానంలో విజ్ఞాన విహారయాత్రగా ఢిల్లీకి తీసుకువచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి పర్యటనలు విద్యార్థులు తరగతి గదులకు అతీతంగా నేర్చుకోవడానికి, వారి ఆలోచనా పరిధులను విస్తరించుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జీవితంలో విజయం సాధించిన ప్రతి ఒక్కరూ ఎన్నో పోరాటాలు, వైఫల్యాలు, ఎదురుదెబ్బలను ఎదుర్కొని ముందుకు వచ్చారని, విద్యార్థులు తమ ఆర్థిక పరిస్థితులను చూసి ఎప్పుడూ నిరుత్సాహపడకూడదని సూచించారు. విద్యే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎమ్మెల్యేలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై మరింత దృష్టి సారించి ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఉపరాష్ట్రపతి సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా విద్యార్థులను అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే సామర్థ్యం కలిగి ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచి, పెద్ద లక్ష్యాల వైపు నడిపించడమే ఈ విజ్ఞాన విహారయాత్ర లక్ష్యమని తెలిపారు. ఉపరాష్ట్రపతిని కలవడం తమ జీవితంలో మరపురాని అనుభవమని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# సత్తెనపల్లిలో విద్యుత్ ప్రమాదాలు

### ముగ్గురు సిబ్బందికి తప్పిన ప్రాణాపాయం.

### అప్రమత్తతతో నివారించబడిన పెద్ద ముప్పు!

**సత్తెనపల్లి టౌన్‌మే 21: ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో గురువారం రెండు వేర్వేరు చోట్ల విద్యుత్ ప్రమాదాలు కలకలం రేపాయి. పెరిగిన ఎండల తీవ్రత రీత్యా విద్యుత్ లైన్లపై ఒత్తిడి పెరుగుతున్న తరుణంలో ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

విద్యుత్ కార్యాలయం సమీపంలో అగ్నిప్రమాదం: అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

మరో ఘటనలో సత్తెనపల్లి విద్యుత్ కార్యాలయం సమీపంలో భారీ అగ్నిప్రమాదం







ఒకచోట మరమ్మతులు చేస్తుండగా భారీ బ్లాస్ట్ జరగగా, మరోచోట షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. అధికారులు, సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో రెండు చోట్లా పెద్ద ప్రమాదాలు తృటిలో తప్పాయి.

ఎల్సీ రిటర్న్ చేస్తుండగా భారీ బ్లాస్ట్: ముగ్గురు సిబ్బందికి గాయాలు సత్తెనపల్లి సమీపంలోని 130 కె.వి అబూర్ రోడ్డులో విద్యుత్ మరమ్మతుల పనులు నిర్వహిస్తున్న సమయంలో ఒక ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ శాఖ సిబ్బంది అబ్దుల్ రహీం, శివన్నారాయణ, శశాంక్‌లు లైన్‌కు ఎల్సీ ఎల్ సి తీసుకుని మరమ్మతు పనులు చేపట్టారు. పనులు విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఎల్సీని రిటర్న్ చేస్తున్న లైన్ క్లియరెన్స్ పునరుద్ధరిస్తున్న) సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో బ్లాస్ట్ జరిగింది. ఊహించని ఈ ఘటనతో అక్కడ ఉన్న సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి పక్కకు తప్పుకోవడంతో పెద్ద ప్రాణ ప్రమాదం తృటిలో తప్పింది. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురు సిబ్బందిని వెంటనే సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందిస్తున్నారు. ప్రస్తుతం వారు కోలుకుంటున్నట్లు సంభవించింది. తీవ్రమైన ఎండల కారణంగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి, విద్యుత్ తీగల నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు సమీపంలోని కరెంట్ కాటేజ్ వైపు వేగంగా వ్యాపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. దీనిని గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది తక్షణమే ఫైర్ ఇంజన్‌తో ఘటనా స్థలానికి చేరుకుని శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించిన అధికారుల, ఫైర్ సిబ్బంది చర్యల వల్ల ఎటువంటి ప్రాణ నష్టం లేదా భారీ ఆస్తి నష్టం జరగకుండా పెద్ద ముప్పు తప్పింది. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాదాన్ని నివారించిన విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది చురుకైన చర్యలను స్థానికులు ప్రశంసించారు

# ప్రతిభకు పట్టం

### ఢిల్లీకి 39 మంది గుంటూరు విద్యార్థులు

### ఎమ్మెల్యే మాధవి చొరవకు పెమ్మసాని ప్రశంస

**గుంటూరు మే 21, ప్రభాతవార్త ప్రతినిధి :** గుంటూరు నుంచి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తూ, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించే ఈ కార్యక్రమాన్ని చేపట్టడాన్ని పెమ్మసాని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యేను



పెమ్మసాని చంద్రశేఖర్ ఢిల్లీలోని ఇండియా పోస్ట్ డాక్ భవన్‌లో ఆత్మీయంగా గురువారం కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మాధవి తీసుకున్న చొరవతో దేశ రాజధాని ఢిల్లీని పెమ్మసాని ప్రశంసించారు. ఈ సందర్భంగా డా. పెమ్మసాని మాట్లాడుతూ కుటుంబ, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా కష్టం, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటే గొప్ప విజయాలు సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారని కొనియాడారు.

# ప్రతి ఇంటికీ క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ డోర్ నెంబర్లు

### నగరంలోని గృహాలకు డిజిటల్ డోర్ నెంబర్ల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం

### నగర కమిషనర్ కే. మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మే 21 ( ప్రభాత వార్త ) :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో రానున్నరోజుల్లో ప్రతి ఇంటికీ క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ డోర్ నెంబర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నగర అంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బందికి శిక్షణ అందిస్తున్నారన్నారు. శిక్షణ పొందినవారంతా నగరంలోని ప్రతి ఇంటికి, వ్యాపార సముదాయానికి వెళ్లి క్షేత్రస్థాయిలో పక్కాగా వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. క్యూఆర్





కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు . గురువారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నగరంలోని గృహాలకు డిజిటల్ డోర్ నెంబర్ల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని నగర పాలక సంస్థలు, మునిసిపాలిటీల్లోని ప్రతి ఇంటికీ క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ డోర్ నెంబర్లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, దీనికి సంబంధించిన చర్యలను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. అందులో భాగంగా అధికారులకు, సచివాలయ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. శిక్షణలో జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జిఐఎస్) ఆధారంగా అన్ని ఇళ్లను మ్యాపింగ్ చేసి అందుకు సంబంధించిన వివరాలన్నింటినీ దీనికి అనుసంధానం చేయడం, ఈమున్సిపల్ ఈఆర్‌పీ ద్వారా అన్నిఇళ్ల డేటాను సేకరించడం, తనిఖీ చేయడం వంటి కోడ్ డిజిటల్ డోర్ నెంబరు వ్యవస్థ పూర్తిగా అమలులోకి వస్తే సంబంధిత ఇళ్ల యజమానులకు, వ్యాపారస్తులకు చాలా ఉపయోగాకరంగా ఉంటుందని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ఆ ఇంటికి సంబంధించి సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందిన వారు నగరంలోని గృహాలకు డిజిటల్ నెంబర్ల ఏర్పాటు పై ఏమైనా సందేహాలు ఉంటె వెంటనే అడిగి సందేహాలు తీర్చుకోవాలని, వివరాల సేకరణలో ఎటువంటి తప్పులు లేకుండా చేయాలన్నారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ రోజువారీ పనిపై సమీక్షిస్తూ, అధికారులు, కార్యదర్శులు తమ డివిజన్లలోని రోడ్లపై భవన నిర్మాణ సామాగ్రి లేకుండా చూడాలని, ఎవరైనా సామాగ్రి వేసినట్లయితే, సీజ్ చేసి, వారికి అపరాధరుసుము విధించాలన్నారు. అలాగే నగరాన్నిపోస్టర్ ఫ్రీ సిటీగా ఉంచాలని, జంక్షన్లలో డివైడర్లపై బ్యానర్లు లేకుండా, అనధికార భవనాల నిర్మాణాలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ సూరజ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు, టిపిబిఓలు, స్వర్ణ వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

### అధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్షా సమావేశం

**తెనాలి మున్సిపాలిటీ మే21(ప్రభాతవార్త):** పట్టణంలో వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు ఆదేశాలిచ్చారు. గురువారం పురపాలకసంఘ కార్యాలయం నందు నిర్వహి ంచిన సమీక్షా సమావేశం లో, పురపాలక సంఘ అధికారులతో ప్రత్యేకంగా సమావేశ మయ్యా రు. ప్రత్యేకంగా పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మారవ మ్మతులు, ప్రజా





సమస్యలు పరిష్కారం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటంలో నిరక్ష్యం వద్దని, అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు, హెల్త్ ఆఫీసర్ ఎం.ఏసుబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈపూరు కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన చీఫ్‌విప్ జీ.వీ

**ఈపూరు, మే21, ప్రభాతవార్త:** మండల కేంద్రం ఈపూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి) ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు గురువారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలు, రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని చెప్పారు. అనంతరం ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో జీవీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



**గుంటూరునగరపాలక సంస్థ**

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన

ఇటినెం.4,13/2026 27,తేదీ. 21. 05. 2026

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను " ఇ " ప్రొక్యూర్మెంట్ ప్లాట్ఫార్మ్ ద్వారా టెండర్ పద్ధతిన రిజిస్టర్ కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprop-urement gov. in (e procurement platform) వద్ద చూడవచ్చును

(A) " ఇ " ప్రోక్యుమెంట్ స్టార్ట్ టెండర్ ఇ. టి. నెం 4,13 / 2026 27

టెండర్ నోటీస్

| | |
|---|---|
| మొత్తం పనుల సంఖ్య | : 02 |
| అంచనా మొత్తం | : 14,65, 000.00/- |
| పనుల వివరములు | : రోడ్లు, కాలువలు మరియుఇతర అభివృద్ధి పనులు |
| టెండర్ బిడ్ కనపడు తేది | : 16. 05. 2026, ఉదయం : 10 : 30 AM |
| టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ | : 25. 05. 2026,మధ్యాహ్నం : 3 : 00 PM |
| టెండర్‌బిడ్‌లనుతెరచుతేదీ | : 25. 05. 2026, మధ్యాహ్నం : 3 : 15 PM |

SUPERINTENDING ENGINEER
GUNTUR MUNICIPAL CORPORATION.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/2001 11:13 Page 1



# భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట పైరులు

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనే దృక్పథంతో కూటమి ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే విధంగా పచ్చి రొట్ట విత్తనాలను సబ్సిడీపై అందజేస్తుందని, అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్లను భూముల్లో పెంచి, కలియ దున్నడం ద్వారా భూమి యొక్క సారాన్ని పెంచుకోవచ్చన్నారు. దీని ద్వారా పంటలు నాణ్యమైనవి పండే అవకాశం ఉందన్నారు. పచ్చిరొట్ట పైర్ల వల్ల భూమి సారవంతంగా తయారై, రైతులకు అధిక దిగుబడులను అందిస్తుందన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకురాలు రామకోటేశ్వరి మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాలలో వీటిని పొందవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం వారు రైతులకు పిఎండిఎస్(ప్రీ మాన్‌సూన్ డ్రై సోవింగ్ కిట్స్) 32 రకాల విత్తనాల కిట్లను రైతులకు పంపిణీ చేసేందుకు ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రస్తుతం 30కిట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ఈ కిట్లలను తమ పొలాల్లో తొలకరిలో సాగు చేసి భూమిలో కలియ దున్నాలని చెప్పారు. దీని వల్ల సేంద్రియ కర్బనము వృద్ధి చెంది భూములు సూక్ష్మజీవులు వృద్ధి చెంది భూమి గుల్ల బారుతుందన్నారు. దీని వల్ల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని, రాయితీని అర్హులైన రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ వర్సిటీ-భారత వాతావరణశాఖల మధ్య అవగాహనా ఒప్పందం



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖకు చెందిన భారత వాతావరణ శాఖ (ఐఎండీ) మధ్య వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు, వాతావరణ సేవలు, విద్యార్థుల శిక్షణ, పరిశోధనల అభివృద్ధి కోసం అవగాహనా ఒప్పందం కుదిరిందని వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ గురువారం తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో భారత వాతావరణ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.రవిచంద్రన్‌తో కలిసి వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ అవగాహనా ఒప్పందానికి సంబంధించిన పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా వ్యవసాయ రంగానికి ఉపయోగపడే వాతావరణ సమాచారాన్ని ఆధారంగా చేసుకొని రైతులకు స్థానిక స్థాయిలో శాస్త్రీయ వ్యవసాయ సలహాలను అందించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 1 నుంచి 2కిలోమీటర్ల గ్రిడ్ స్థాయిలో అధిక స్పష్టత కలిగిన వాతావరణ, వాతావరణ మార్పుల డేటాను ఏపీఐల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చి, రైతులకు ఖచ్చితమైన వ్యవసాయ సూచనలు అందించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా వాతావరణ శాస్త్రం, అగ్రోమెటీరాలజీ, వాతావరణ మార్పులు, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ, పరిశోధన అవకాశాలు కల్పించనున్నారు. ఇరు సంస్థల మధ్య విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్త పరస్పర మార్పిడి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అవగాహనా ఒప్పందం ద్వారా రైతులకు వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలు, క్లైమేట్ ఎక్స్‌టెన్షన్ సేవలు మరింత సమర్థవంతంగా చేరవేయడమే కాకుండా, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం, పరిశోధనలో నూతన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు,వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంబటి వ్యాఖ్యలకు నిరసన తెలిపిన జనసేన పార్టీ

**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ జనసేన పార్టీ కాపు నాయకులు తమకు మద్దతుగా ఉన్నారని చెప్పడంలో వాస్తవం లేదని జనసేన నాయకుడు, రాధా



రంగా మిత్రమండలి నాయకుడు యన్నం నాయుడు అన్నారు. అంబటి వ్యాఖ్యలకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జనసేన పార్టీలో ఉన్న ఏ కాపు అంబటి మురళీకృష్ణకు మద్దతు తెలియజేయడం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి వద్ద లబ్ది పొందేందుకే అంబటి జనసేన కాపు నాయకులు తమ మద్దతుగా ఉన్నారని చెప్తున్నారన్నారు. అంబటి వాస్తవాలను మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. 2024లో వైకాపాకు 11సీట్లిచ్చి ప్రజలు పక్కన కూర్చోబెట్టారని అయినప్పటికీ ఆ పార్టీ నాయకులు సిగ్గురాకపోవడం శోచనీయమన్నారు. 2029లో వైకాపాకు ఆ 11సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. వైకాపా నాయకులు కాపు కులంలో గొడవలు సృష్టించేందుకే ప్రయత్నిస్తున్నారన్నారు. టిడిపి-జనసేన మధ్య గొడవలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వైకాపా నాయకుల కలలు కల్లగానే ఉంటాయన్నారు. జనసేన-టిడిపి-బిజెపి బంధం ఎప్పటికీ చెరిగిపోదన్నారు. ఇప్పటికైనా అంబటి మురళీకృష్ణ కుల రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు కలపాల విజయలక్ష్మి, గోవాడ వెంకటకృష్ణారావు, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సద్వినియోగం చేసుకోండి

## -నియోజకవర్గ ఓటు నమోదు అధికారి ధీరావత్ దుర్గాబాయి

**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, విద్యార్థులు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)ను సద్వినియోగం



చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నియోజకవర్గ ఓటు నమోదు అధికారి ధీరావత్ దుర్గాబాయి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్నీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరం జూలై ఒకటో తేదీ నాటికి 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బిఎల్వోలకు శిక్షణ ఇవ్వడం, స్టేషనరీ ప్రింటింగ్ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జూన్ 15వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు బిఎల్వోలు ఇంటింటి సర్వే చేస్తారని చెప్పారు. కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు జూలై 14వ తేదీ నాటికి ప్రపోజల్స్ పంపించాలన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను జూలై 21వ తేదీన ప్రింట్ చేయడం జరుగుతుందన్నారు. క్లెయిములు, అభ్యంతరాలు జూలై 21వ తేదీ నుంచి 20వ తేదీ ఆగస్టు వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన క్లెయిములు, అభ్యంతరాలను జూలై 21వ తేదీ నుంచి 18సెప్టెంబరు లోపు క్లెయిములను క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. తుది ఓటర్ల జాబితాను సెప్టెంబరు 22వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ విషయాలను అన్ని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించి ఓటర్ల జాబితా నూరుశాతం పక్కాగా ఉండేందుకు సహకరించాలన్నారు. బిఎల్వోలతోపాటు బిఎల్ఏలు కూడా ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితా పక్కాగా రూపొందించేందుకు సహకరించాలని దుర్గాబాయి కోరారు. సమావేశంలో చేబ్రోలు తహశీల్దార్ కళ్ళం శ్రీనివాసశర్మ,మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్ లాల్, సిరాజుద్దీన్, పార్టీల నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, గోపిశెట్టి వాసు, చింతలపూడి మురళీకృష్ణ, షేక్ కరీముల్లా, కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, ఆరేటి రామారావు తదితరులున్నారు.

# శైవ క్షేత్రంలో పలు ఘట్టాలు చిత్రీకరణ



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** రైతుల కష్టాలను, నష్టాలను, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సినిమా రూపంలో తెరకెక్కించేందుకు తేజుఫిలింమ్స్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా పలు ఘట్టాలను శివ శైవ క్షేత్రం తాళాయపాలెంలో చిత్రీకరించినట్లు చిత్ర దర్శకుడు తానిపర్తి సుధాకరరెడ్డి తెలిపారు. ప్రముఖ సీనియర్ నటుడు కొండపల్లి అప్పారావు అఘోర వేషధారణలో గొప్పగా నటించారన్నారు. శివ శైవ క్షేత్రం పీఠాధిపతులు శ్రీ శివస్వామి ఆశీస్సులు అందుకున్న పిదప షూటింగ్ ప్రారంభించామన్నారు. శివ క్షేత్రంలో మూడవ షెడ్యూల్‌ను అన్ని దేవాలయాలలో చిత్రీకరణ చేసేందుకు దేవాలయ అధికారులు సహకరించారన్నారు. ఈ చిత్రానికి నిర్మాత సంతోష్ బల్లూరి, దర్శకత్వం సుధాకరరెడ్డి, టి.రైటర్ జగపతి శ్రీనివాస్, కెమెరా అండ్ ఎడిటర్ దాసరి రవికుమార్, సహ నిర్మాత రాజశేఖరరెడ్డి, పిఆర్వో ఎస్‌పటి శ్రీధర్, బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలో నాల్గవ షెడ్యూల్ హైదరాబాదులో పూర్తి చేసి త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసి, రిలీజ్ చేస్తామని చిత్ర దర్శకులు తెలిపారు.

# అక్రమ మొక్కజొన్నల నిల్వలకు రైతుల ముసుగు

## పొన్నూరుపై దండెత్తిన బియ్యం,మద్యం,ఆటల దొంగలు



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని అక్రమ మొక్కజొన్న నిల్వలను కాపాడుకునేందుకు అంబటి మురళీకృష్ణ కుల రాజకీయాలు చేస్తూ కాపు కులానికి చెడ్డపేరు తెస్తున్నారని నియోజకవర్గంలోని కాపునాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అక్రమ మొక్కజొన్నల నిల్వలకు రైతుల ముసుగు తొడిగారన్నారు. పొన్నూరుపై బియ్యం, మద్యం, ఆటల దొంగలు దండెత్తుతున్నారన్నారు. అనుచరుడి అక్రమ నిల్వలను కాపాడుకునేందుకు అంబటి మురళీకృష్ణ రైతులను బలి పశువులను చేశారన్నారు. కాపుల పేరుతో కుల రాజకీయాలకు కాపుల మద్దతు ఎక్కడని ప్రశ్నించారు. అంబటి మురళీకృష్ణ అనుచరుడు అంబటి కృష్ణ రైతులను దగా చేసి తక్కువ ధరకు మొక్కజొన్నలను కొనుగోలు చేసి రైతులను ముంచారన్నారు. మొక్కజొన్నలను సీజ్ చేసిన రోజు అంబటి ఐదుగురు రైతుల పేర్లు చెప్పి వారివే అని ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కానీ వాస్తవాలు బహిర్గతం అయ్యేసరికి ఐదుగురు రైతులను 23మంది రైతులుగా మార్చి కట్టు కథలు, అభూత కల్పనలతో రాజకీయ డ్రామాలతో తెరలేపారన్నారు. అంబటి మురళీకృష్ణ మొదటిసారి చెప్పిన రైతులు మొక్కజొన్న సాగుచేయలేదని పాప్‌కార్న్ సాగుచేసినట్లు రైతులు వ్యవసాయ శాఖ వద్ద ఈక్రాప్ బుకింగ్ చేయించుకున్నారన్నారు. మామిళ్ళపల్లి గ్రామ వాసులు గత 15రోజులుగా అరాచక శక్తుల కదలికలతో, పోలీసుల బందోబస్తుతో ప్రశాంతత చెడి ఎప్పుడు ఎం జరుగుతుందోనే భయాందోళనలో ఉన్నట్లు నాయకులు చెప్పారు. రాష్ట్రంలో ఒకరు రేషన్ బియ్యాన్ని దొంగిలించిన దొంగ, ఆటల పేరుతో కోట్లు దోచుకున్న దొంగ, కల్తీ మద్యంతో యువత ప్రాణాలను పణంగా పెట్టిన మరో దొంగ...ఇలా వరుస దొంగలను మామిళ్ళపల్లి గ్రామంలో అలజడులు రేపటాన్ని చూడడం వారి కుల రాజకీయాలను బట్టబయలు చేస్తుందన్నారు. సమావేశంలో తెలుగుయువత పట్టణాధ్యక్షుడు తోట ప్రసాద్, కసుకర్రు గ్రామ టిడిపి అధ్యక్షుడు బొప్పన బాపనయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ చలమశెట్టి సీతారామయ్య, ఆకుల సాంబశివరావు, కాసుల హరిబాబు, పూర్ణచంద్రరావు, గణిపిశెట్టి రామకృష్ణ, యరసాని శ్రీరామమూర్తి, గోవాడ వెంకటకృష్ణారావు, వడాలశెట్టి శ్రీనివాసరావు, యక్కటి రామయ్య, తానికొండ దుర్గారావు, వెంకయ్య, తోట రాధాకృష్ణమూర్తి, నున్నా సూరి చంద్రరావు తదితరులున్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న విచారణ

**చేబ్రోలు(పొన్నూరు), మే 21,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వీరానాయకుని పాలెం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా మైనింగ్ జరిగిందని గ్రామానికి చెందిన మెండెం ప్రభుదాసు గ్రీన్ ట్రిబ్యునల్



కోర్టును ఆశ్రయించారు. అక్రమ మైనింగ్ చేయడం వల్ల తమ గ్రామంలో అనే విధాలుగా నష్టపోతుందని, గ్రీన్ ట్రిబ్యునల్ జోక్యం చేసుకొని వాస్తవాలను గుర్తించాలని కోర్టును ఆశ్రయించడం జరిగింది. వాస్తవాలను తెలుసుకొనేందుకు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు విజిలెన్స్, మైన్స్, రెవెన్యూ అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం బుధవారం వీరానాయకునిపాలెం గ్రామంలోని సర్వే నెంబర్లు: 370,371,638,501,499 తదితర నెంబర్లను పరిశీలించింది. మైనింగ్‌కు సంబంధించిన వాస్తవాలను పూర్తిస్థాయిలో సేకరించేందుకు రెండవరోజు అయిన గురువారం కూడా పలు ప్రాంతాల్లో సర్వే నెంబర్లను పరిశీలించారు. పెద్ద పెద్ద గొయ్యిలను చూసిన బృందం ఆశ్చర్యపోయింది. నిబంధనలకు అనుగుణంగా ఇక్కడ మైనింగ్ జరగలేదని గుర్తించినట్లుగా తెలుస్తోంది. నివేదికను గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టుకు నివేదిస్తామని అధికారుల బృందం తెలిపారు. ఈ బృందంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ జియాలజిస్ట్ జీ.అనీల్, మైనింగ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ఆంజనేయులు, సూపర్‌వైజర్ ఎస్‌వి నారాయణ, తహశీల్దార్ కళ్ళం శ్రీనివాసశర్మ, మండల సర్వేయర్ శ్రీరంగమోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పెరుగు శ్రీనివాసరావు, శేకూరు, శలపాడు విఆర్వోలు పద్మ, నాగరాజు, గ్రామ సర్వేయర్ ఉన్నారు.

# దళితులపై దమనకాండ సాగించిన వైకాపా : టిడిపి దళిత నాయకులు ఆరోపణ



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి పూర్తిగా విస్మరించి వారిపై దమనకాండ కొనసాగించిందని దళిత నాయకులు ఆరోపించారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, చివరకు ప్రాణాలు కోల్పోయేటట్లు చేసిందన్నారు. ఒక దళిత కారు డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని కుటుంబానికి పంపించిన ఘనత రాష్ట్రాన్ని తీవ్రంగా కలిచివేసిందన్నారు. చీరాల ప్రాంతానికి చెందిన యువకుడి శిరచ్ఛేదనం వంటి ఘటనలు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని ప్రతిబింబించాయన్నారు. దళిత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విదేశీ విద్య పథకాన్ని అటకెక్కించింది జగన్ కాదా? అని ప్రశ్నించారు. ఎస్సీ సబ్‌ప్లాన్, ఈ విధంగా చెప్పుకొంటూ పోతే దళితులను తీవ్రంగా అధ:పాతాళానికి తొక్కేసిన ఘనత గత ప్రభుత్వ వైకాపాదేనన్నారు. రాష్ట్రంలో దళితుల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బండ్లమూడి బాబూరావు, ఎద్దు సోంబాబు, తోటకూర నరేష్, కొచ్చెర్ల బెనర్జీ, కూచిపూడి రాజేష్, ఆలూరి సుబ్బయ్య, ఆత్మకూరి వెంకటేశ్వర్లు,రమేష్, అక్కయ్య, కారుమూరి రవితేజ, ఏలియా, సుధాకర్, చంద్రశేఖర్, జగదీష్, సల్మాన్‌రాజ్, చిన్న మాణిక్యం, మరియదాసు, బంగారుబాబు, సుజన్‌కుమార్, చంటి, శోభరాజు, మహేష్, ఆశీర్వాదం, వెంకటరమణారావు, సుశీల్‌రావు, ప్రేమ, అబ్రహం, కోటి తదితరులున్నారు.

# జగన్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకోని మాట్లాడాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు, మే 21,ప్రభాతవార్త: వాస్తవాలు తెలుసుకోకుండా చీటీలు చదవాల్సిన ఖర్మ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి పట్టిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. జగన్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో చెప్పినవన్నీ చూసినట్లు చెప్తున్నాడని ఎద్దేవా చేశారు. మామిళ్ళపల్లిలో చిన్న గోదామని జగన్‌రెడ్డి చెప్పడానికి బట్టి ఆయన తెలివితేటలు ఏమిటో తెలుస్తున్నాయన్నారు. ఐదుగురు చిన్న రైతులు మూడు వేల క్వింటాళ్ళ మొక్కజొన్నలను పండించి నిల్వ చేస్తారా..? అని ప్రశ్నించారు. మూడువేల క్వింటాలు నిల్వ చేయడమే కాకుండా మళ్ళీ నాలుగువేల క్వింటాళ్ళ కోసం నాలుగువేల ఖాళీ సంచులు, వేల వైకాపా జెండాలు తెచ్చి ఉంచుకున్నారా? అన్నారు. వైకాపా జెండాలను పట్టుకొని తెచ్చుకోవాల్సిన ఖర్మబ టీడీపి కార్యకర్తలకు లేదన్న విషయాన్ని జగన్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు.ప్రజల్లో ఉండే మాకు, ప్యాలెస్‌లో ఉండే నియంతలకు ఉన్న తేడా ఇదేనన్నారు. జగన్‌రెడ్డి మాటలు, ప్రవర్తన అంతా సత్యదూరమేనన్నారు. నేడు రైతుల ముసుగులో ఉన్న కార్యకర్తల మీద జగన్‌రెడ్డి చూపే ప్రేమ నాడు రైతుల మీద చూపి ఉంటే ఇంకో పది పదిహేను సీట్లు వచ్చి ప్రతిపక్షం హోదా అయినా దక్కేదన్నారు. రైతుల ఆస్తి పట్టాదారు పాసుపుస్తకాల మీద, రైతుల భూమి సరిహద్దులో జగన్‌రెడ్డి ఫోటో పెట్టుకొని రైతులను ముంచాలని చూసిన కుట్రలు రైతుల మరువలేదన్నారు. లక్షల టన్నుల ధాన్యం తొలి చేతిలో చిల్లి గవ్వ లేకుండా ఏడాది పాటు రైతులు పడిన క్కిట్లను ఇంకా మరవలేదన్నారు. రైతు భరోసా కేంద్రాల దోపిడీలు రైతులు మరవలేదన్నారు. జగన్‌రెడ్డి రాజకీయ జీవితంలో గుంటూరు ప్రాంత ఇరిగేషన్ గురించి కానీ రైతుల సాగు గురించి కానీ ఒక్క ముక్కైనా మాట్లాడిన రోజు ఉందా..? అని ప్రశ్నించారు. గుంటూరు చానల్ టెండర్ రద్దు చేసినప్పుడు, సుద్దపల్లి, పెదవడ్లపూడి హైలెవల్ చానల్ గాలికి వదిలేసినప్పుడు ఏమయింది రైతుల మీద ప్రేమ అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో రైతులు ఐదేళ్ళు పడ్డ నరకయాతన మీద ఒక్క చీటి అయినా రాసిచ్చారా..? ఈ పొన్నూరు, గుంటూరు కాలకేయులు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై నిస్సిగ్గుగా జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్టు వారి చలివేంద్రం నందు మజ్జిగ పంపిణీ

**తెనాలి మే21(ప్రభాతవార్త):** పట్టణంలోని బాలాజీరావు పేట తడికల మిల్లు సమీపంలో శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



చలివేంద్రం నందు బాటసారులకు, పాదచారులకు గురువారం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఆర్.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక,ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ట్రస్ట్ చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చలివేంద్రం నందు బాటసారులకు, పాదచారులకు ప్రతి రోజు మంచినీరు, గురువారం రోజున మజ్జిగ పంపిణీ చేయడం జరుగు చున్నదన్నారు.చలివేంద్రం నందు గురువారం బీ.టీ.వి.ఎస్ నారాయణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ కుమారి దంపతుల కుటుంబ సభ్యులు సహకారంతో బాటసారులకు ,పాదాచార్లకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ట్రస్ట్ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. బి. టి .వి .ఎస్ నారాయణ మాట్లాడుతూ వేసవి దాహార్తి తీర్చేందుకు ట్రస్టు చలివేంద్రంను ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో తాము భాగస్వాములు కావటం ఆనందదాయకంగా ఉందన్నారు. ట్రస్టు సభ్యులు టి. శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన లభించడం సంతోషకరమన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుందర మనోహరంగా రూపుదికోనున్న నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం కు ప్రజలందరూ సహకరించాలని పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్ బొమ్మి శెట్టి లక్ష్మీకుమారి మాట్లాడుతూ ప్రజలకు వేసవి దాహార్తిని తీర్చేందుకు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు , ట్రస్టు జీవితకాల సేవా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# నేటి పాలకులలో మచ్చుకైనా కానరాని రాజీవ్ దార్శనికత

## -కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** తన సంస్కరణలతో దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలిపిన ఘనత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి పాలకుల్లో మచ్చుకైనా రాజీవ్‌గాంధీ దార్శనికత మచ్చుకైనా కనపడదన్నారు. దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి బీజం వేసిన మహోన్నత పాలనాధ్యక్షుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రత్యేక పరిస్థితుల్లో రాజకీయ ఆరంగేట్రం చేసినప్పటికీ, అనతికాలంలోనే తనదైన శైలిలో రాణించారన్నారు. దేశంలో ఆనాడు ప్రబలియున్న నిరుద్యోగ సమస్యను రూపుమాపటానికి అవిరళ కృషి చేశారన్నారు. ఆయన ఆలోచన, ఆచరణ చలవే నేడు భారతదేశం ఐటీ రంగంలో ప్రపంచ దేశాలలో అగ్రగామిగా రాణిస్తుందన్నారు. తొలుత రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి సాయి, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే ఎస్సీలకు తగిన న్యాయం



**గుంటూరు, మే 21,ప్రభాతవార్త :** వైసీపీ హయాంలో ఎస్సీలపై తీవ్ర దౌర్జన్యాలు జరిగాయని, ఇది ప్రజలందరికీ తెలిసిన సత్యమని తెలుగుదేశం పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు మండిపడ్డారు. గురువారం సాయంత్రం స్థానిక తూర్పు కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో ఎస్సీలను చిన్న చూపు చూశారని విమర్శించారు. చట్టాలను సమాధి చేస్తూ దురాగతాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. వైసీపీ ఎమ్మెల్సీ కారు డ్రైవర్ గా పని చేసిన దళిత యువకుడు సుబ్రమణ్యంను ప్రణాళిక ప్రకారం హత్య చేశారన్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ హత్య విషయాన్ని మసిపూసి మారేడు కాయ చేయాలని చూశారని తెలిపారు. కరోనా సమయంలో వైద్యానికి సంబంధించిన కిట్లు అడిగిన నేరానికి డాక్టర్ సుధాకర్ ను తీవ్రంగా వేధించారన్నారు. అనంతరం ఆయనపై కేసులు పెట్టి మానసికంగా కృంగిపోయేలా చేశారని తెలిపారు. ఈ కారణంగా ఆయన మరణించారని, ఇది ముమ్మాటికీ వైసీపీ హత్యలేనని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎస్సీలకు రావాల్సిన పథకాలను అందకుండా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ సామాజిక వర్గానికి పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీలకు అందాల్సిన పథకాలు గుమ్మానికి చేరుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పిడతల బాబురావు, గుడిమెట్ల దయారత్నం, చిలక వెంకటేశ్వర్లు, చిలక వెంకట్ స్వామి, యర్రంశెట్టి గిరి, చట్ల విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంఘీభావం తెలిపిన డైమండ్ బాబు



**పొన్నూరు, మే 21,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇంత దిగజారుడు రాజకీయాలు చేస్తుండడం నిజంగా చాలా సిగ్గుచేటని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్‌బాబు అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో పలువురు రైతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో వారిని పరామర్శించేందుకు మామిళపల్లి వచ్చి, రైతులకు జరిగిన అన్యాయాన్ని అడిగి తెలుసుకొన్నారు. ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి రైతుల పట్ల ఇంత దారుణంగా ప్రవర్తించడం ధారుణమన్నారు. అంబటి మురళీకృష్ణను రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఇప్పటికైనా రైతులకు సంబంధించిన మొక్కజొన్నలను రైతులకు ఇప్పించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. రైతులపై పెట్టిన అట్రాసిటి కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీజ్ చేసిన మొక్కజొన్నలను రైతులకు అప్పగించకపోయినా, రైతులపై అన్యాయంగా పెట్టిన కేసులను ఎత్తివేయకపోయినా భవిష్యత్తులో పెద్ద ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. రైతులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబటి మురళీకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 11:59 Page 1



# బాపట్ల జిల్లా వార్త



## ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఆర్ఎస్ఎస్ శిక్షణ తరగతులు

**చెరుకుపల్లి ,మే 21, ప్రభాతవార్త :** ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రేపల్లె ఖండ్ ఉప్పు సాంబశివరావు గురువారం తెలిపారు. దేశభక్తి ,సమైక్యత, సంస్కృతి ,సమరసత మొదలగు భావాలను పెంపొందిస్తూ 40 దేశాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ శిక్షణ తరగతులు భావి భారత నిర్మాణానికి ఎంతగానో దోహదపడతాయని సాంబశివరావు తెలిపారు. సంస్థ చైర్మన్ పైనం ఏడుకొండల రెడ్డి సహాయ సహకారాలతో ఈ నెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొని యువతి యువకులు ఆర్ఎస్ఎస్ వస్త్ర ధారణ తో కూడిన వస్తువులు, ప్లేటు, గ్లాసు, దుప్పటి, పెన్ను, పుస్తకం మొదలగు వస్తువులతో పాటు ఏడు రోజులపాటు ఇక్కడే ఉండే విధంగా తగిన దృఢ సంకల్పంతో రావాలని సాంబశివరావు తెలిపారు.

## జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి : బి.వెంకటనారాయణ

**రేపల్లె, మే 21, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణంలోని శారద ఐటిఐ కళాశాలలో ఈ నెల 29వ తేదీ ఉదయం 9 గంటలకు జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని శారద ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ బదుగు వెంకటనారాయణ తెలిపారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాబ్ మేళా రోజున స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.అభ్యర్థుల అర్హతల ఆధారంగా నెలకు వేతనం రూ.12 వేల నుండి రూ.40 వేల వరకు పొందే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యవేక్షణలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహణలో జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని వివరించారు.21 ప్రముఖ బహుళ జాతి కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలకు 10వ తరగతి,ఇంటర్,డిగ్రీ,పిజి,ఐటిఐ ట్రేడ్లు,డిప్లమో,బీటెక్ చదివిన అభ్యర్థులు హాజరు కావాలని వెంకటనారాయణ కోరారు.పూర్తి వివరాలకు తన ఫోన్ నెంబరు 9849808924,ప్లేస్‌మెంట్ అధికారి మండే ప్రసాద్ ఫోన్ నెంబరు 9014503262కు సంప్రదించాలని ఆయన సూచించారు.

# పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలి

## రాబోయే 4 రోజులు జాగ్రత్త.. ఎండల తీవ్రతపై ఎస్పీ హెచ్చరిక

**బాపట్ల.మే21.ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల ఆవరణల్లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పిలుపునిచ్చారు. చెట్ల వల్ల పరిసరాలు పచ్చదనంతో నిండి, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. గురువారం జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కలకు నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన మోటార్, నీటి పంపింగ్ సిస్టన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం అక్కడ కొబ్బరి మొక్కను నాటారు. రికవరీ శాతాన్ని పెంచాలి..వివిధ కేసుల్లో సీజ్ చేసి స్టేషన్ ఆవరణలో ఉంచిన ద్విచక్ర వాహనాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి, అసలైన బాధితులకు త్వరితగతిన అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నమోదైన దొంగతనం కేసుల పురోగతిపై ఆరా తీస్తూ.. రికవరీ శాతాన్ని మరింత పెంచాలన్నారు. గతంలో ప్రాపర్టీ నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అందుకోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు, దొంగిలించబడిన ఆస్తుల రికవరీకి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఎండల తీవ్రతపై అప్రమత్తత అవసరం..జిల్లాలో రాబోయే నాలుగు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఎండల తీవ్రత



(వడగాల్పులు) ఎక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు.. ప్రజలతో పాటు క్షేత్రస్థాయిలో విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఇన్‌స్పెక్టర్ పి.ప్రేమయ్య, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేతి వృత్తిదారులకు రుణాలు మంజూరు చేయించాలి

**రేపల్లె, మే 21, ప్రభాతవార్త:** కార్పొరేషన్ల ద్వారా చేతి వృత్తిదారులకు రుణాలను మంజూరు చేయించాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు,సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ కోరారు.చేతి వృత్తిదారులకు ఆదరణ పథకం కింద వృత్తి పరికరాలను,రుణాల మంజూరు కోరుతూ రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవికి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా కార్పొరేషన్లకు ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు.చేతి వృత్తిదారులకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మిన ప్రజలు ఓట్లువేసి గెలిపిస్తే ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేక పోయారని బాలాజీ చెప్పారు.ఎస్సీ,ఎస్టీ,బిసి,క్రిస్టియన్,మైనారిటీ కార్పొరేషన్లకు నిధులు ఇస్తానన్న హామీ సైతం నెరవేరలేదన్నారు.రాష్ట్రంలో 30 రకాల చేతి వృత్తిదారులు ఉన్నందున బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలని,50 ఏళ్ళ వయసు



గల వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు,చేతి వృత్తిదారులు కొడాలి సాంబశివరావు,వంగర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టిబి,హెచ్ఐవి,కుష్టు వ్యాధుల పై అవగాహన

**రేపల్లె, మే 21, ప్రభాతవార్త:** రేపల్లె సబ్‌జైలులో గురువారం 100 రోజుల టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా అదనపు డిఎంహెచ్‌వో,డిఎల్ఎటివో డాక్టర్ వి.సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.టిబి,హెచ్ఐవి,కుష్టు వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది.హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఖైదీలకు టిబి పరీక్షలు నిర్వహించారు.అలాగే కుష్టు వ్యాధి స్క్రీనింగ్ చేయడంతో పాటు హెచ్ఐవి పరీక్షలు జరిపారు.జైలు సిబ్బందికి టిబి స్క్రీనింగ్ జరిపారు.టిబి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యశాలను సంప్రదించాలని డాక్టర్ వి.సోమ్లా నాయక్ సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సబ్‌జైలు అధికారులు,ఎన్‌టిఇపి జిల్లా సిబ్బంది,రేపల్లె టియు సిబ్బంది,ఎపిఎన్ఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెదవడ్లపూడిలో వేసవి ఆరోగ్యం పై అవగాహన

**బాపట్ల.మే 21,ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవిలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని పెదవడ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారి డాక్టర్ ఎ.



సతీష్ కుమార్ సూచించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగా ఆధ్వర్యంలో గురువారం పెదవడ్లపూడి గ్రామంలో ఉచిత వేసవి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సతీష్ కుమార్ గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి అలసట, వడదెబ్బ, వాంతులు, డీహైడ్రేషన్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, శ్రామికులు అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు.దాహం వేయకపోయినా ప్రతి ఒక్కరూ తగినంత నీరు తాగాలని.. కొబ్బరినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఎవరికైనా అధిక జ్వరం, స్పృహ తప్పడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంతో పెరగనున్న ఎండలుఈ ఏడాది"ఎల్ నినో" ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా నమోదవుతున్నాయని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కె.ఎస్.ఆర్. పాల్ సూచించారు. వేసవిలో బయటకు వెళ్లేవారు తలకు రుమాలు కట్టుకోవాలని, వదులైన పత్తి (కాటన్) దుస్తులు ధరించడం మంచిదని డాక్టర్ ఎ. లలిత పేర్కొన్నారు. చిన్నపిల్లలను ఎండలో ఆడనివ్వద్దని హెచ్చరించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. రమాదేవి మాట్లాడుతూ.ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణం ప్రాధాన్యతను, తాగునీటి పరిశుభ్రతను వివరించారు. రోడ్ల పక్కన అమ్మే కలుషిత పానీయాలు తాగి జబ్బుల బారిన పడవద్దన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నీటిని పొదుపు చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎం. రమేష్ కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వ్యవసాయ కళాశాలకు చెందిన 52 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పాటు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానోపాధ్యాయులు సీనియర్ జర్నలిస్టు సీతాపతి మృతి తీరని లోటు

**నగరం, మే 21, ప్రభాత వార్త:** పూడివాడ శ్రీ అచ్యుత అప్పర్ ప్రైమరీ స్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీ యల్లాప్రగడ సీతాపతి గారి ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పలువురు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, ఆ ప్రాంతంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ సాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తిగా సీతాపతి గారు సుపరిచితులు. నగరం



లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యదర్శిగా ఆధ్యాత్మిక రంగంలో ఆయన అందించిన సేవలు ఎన్నటికీ మరువలేనివి.ఆయన మరణం నగరం ప్రాంత ప్రజలకే కాకుండా, ముఖ్యంగా విద్యా రంగానికి మరియు జర్నలిజం రంగానికి తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు సంపూర్ణ శాంతి చేకూర్చాలని పలువురు ప్రార్థించారు.ఈ తీవ్ర విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సమరసత్ సేవా ఫౌండేషన్ పెద్దలు పొన్నపల్లి సత్యనారాయణ, బొలగాని వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, జంజనం హేమ శంకరరావు, భవాని, చింతల మురళీకృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జంతుసంక్షేమం మన బాధ్యత : పశువైద్యాధికారిణి డాక్టర్ మన్నేపల్లి కిరణ్మయి

**తెనాలి మే21(ప్రభాతవార్త):** జంతు సంక్షేమాన్ని ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలు నిరంతరం వాటి గురించి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో మనిషి మనుగడలో జంతువులు కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉంటాయని డాక్టర్ మన్నేపల్లి కిరణ్మయి పేర్కొన్నారు.జంతు సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించటం కోసం డాక్టర్ కిరణ్మయి పలు సూచనలు చేస్తూ, జంతు సంక్షేమం అంటే జంతువుల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం వాటికి సరైన ఆహారం పరిశుభ్రమైన నీరు నివాసం వైద్య సేవలు మరియు భయం బాధ ఆకలి లేకుండా జీవించే హక్కు కల్పించడం ఇందులో ఒక భాగమని జంతువులు తమ బాధను మాటలతో చెప్పలేవు కాబట్టి వాటిని రక్షించడం మన కర్తవ్యం అని డాక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో అనేక జంతువులు నిర్లక్ష్యం హింస ఆకలి మరియు అనారోగ్యంతో బాధపడుతున్నాయని ముఖ్యంగా వీధి జంతువులు ఆహారం లేక తిరుగుతుంటాయని కొంతమంది జంతువులను క్రూరంగా హింసిస్తున్నారని అలాగే అడవులు నాశనం కావడంతో వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి జనావాసంలోకి వస్తున్నాయని ఈ పరిస్థితులు జంతు సంక్షేమం ఎంత ముఖ్యమో మనకు గుర్తు చేస్తున్నాయన్నారు. వెటర్నరీ విద్యార్థులు మరియు వైద్యులుగా జంతు సంక్షేమంపై మన బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని వెటర్నరీ వైద్యులు కేవలం జంతువులకు చికిత్స చేసేవారు మాత్రమే కాదని వాటి హక్కులను కాపాడే వారు కూడా నని ప్రజలకు సరైన జంతు సంరక్షణ టీకాలు పోషకాహారం మరియు వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించడం కూడా వారి బాధ్యత అన్నారు. జంతు సంక్షేమం పర్యావరణం మరియు ప్రజారోగ్యానికి కూడా ఎంతో అవసరమని ఆరోగ్యకరమైన జంతువులు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తాయని జంతువుల పట్ల కరుణచూపటం మనలో దయ



ప్రేమ మరియు బాధ్యత భావాలను పెంచుతుందని ప్రతి వ్యక్తి చిన్న చిన్న పనుల ద్వారా జంతు సంక్షేమానికి సహాయం చేయవచ్చునని వీధి జంతువులకు ఆహారం ఇవ్వడం వాటిని రక్షించడం అనారోగ్యంగా ఉన్న జంతువులకు చికిత్స అందించడం జంతు హింసను అరికట్టడం మరియు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని డాక్టర్ కిరణ్మయి తెలిపారు. మరి ముఖ్యంగా జంతు సంక్షేమం అనేది మనిషిగా మనపై ఉన్న ఒక నైతిక బాధ్యతని జంతువులు మనపై ఆధారపడి ఉంటాయని వాటిని ప్రేమతో కరుణతో మరియు గౌరవంతో చూసుకోవడం ద్వారా మనం మరింత మానవత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించగలమని డాక్టర్ కిరణ్మయి పేర్కొన్నారు.

## కళ్లు చాలా ప్రధానమైన అవయవం

**నిజాంపట్నం, మే 21, ప్రభాతవార్తః** అవయవాలన్నింటిలో కళ్ళు చాలా ప్రధానమైనవని తెదెపా నియోజకవర్గ అధ్యక్షుడు కొలసాని రాము అన్నారు. గురువారం మండలంలోని కూచినపూడిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన తన కళ్ళను పరీక్ష చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొలసాని బాబు, ఎల్లయ్య, తదితరులుపాల్గొన్నారు.

## ఈనెల 29న రేపల్లెలో జాబ్ మేళా

**నిజాంపట్నం, మే 21, ప్రభాతవార్తః** నిరుద్యోగుల కోసం ఈనెల 29న రేపల్లెలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని ఎంపిడిఓ నాగలక్ష్మీ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ రేపల్లెలోని శారదా ఐటిఐ కళాశాలలో 21 ప్రముఖ బహుళ జాతి కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయనా న్నరు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతుందని, ఉత్సాహ వంతులైన నిరుద్యోగులు పాల్గొనాలని ఆమె కోరారు. జాబ్ మేళాలో తక్షణ రిజిస్ట్రేషన్ సౌకర్యం ఉందన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ తప్పనిసరి అన్నారు. రెజ్యూమ్, అర్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

## రాకాసి గాలుల బీభత్సం.. నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు,వృక్షాలు

**వట్టిచెరుకూరు, మే 21, ప్రభాతవార్త :** మండలంలోని పుల్లడిగుంట గారపాడు, వింజనంపాడు, చింతపల్లిపాడు, కుర్నూతుల, తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం సుమారు గం.6.30 ని.ల సమయంలో రాకాసి గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. దీనితో గ్రామంలో విద్యుత్తు స్తంభాలు, వృక్షాలు నేలకొరిగాయి. గారపాడు గ్రామంలో



విద్యుత్ ట్రాన్స్ఫారం నేలకొరవడంతో పాటు, పై గ్రామాలలో 9 విద్యుత్ స్తంభాలు పూర్తిగా ధ్వంసమై నేల వాలినట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ రవితేజ తెలిపారు. ఈ గాలుల బీభత్స వంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి,విద్యుత్ వైర్లు ఇళ్లపై పడటంతో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదో మైలు వద్ద రహదారిపై అడ్డంగా చెట్లు పడిపోవటంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి విద్యుత్ శాఖకు సంబంధించి ఈ రాకాసి గాలులకు సుమారు రూ.నాలుగు లక్షలు నష్టం వాటిల్లిందని ఏఈ తెలియజేశారు. 140 నుండి 160 కి.మీటర్ల వేగంతో గాలి వీస్తేనే విద్యుత్ స్తంభాలుగాని, పెద్ద వృక్షాలు గాని నేల వాలుతాయని అధికారులు తెలియజేస్తున్నారు . దీనితో పై గ్రామాలలో విద్యుత్తు పూర్తిగా నిలిచిపోయి అంధకారంలోకి వెళ్ళిపోయాయి. రాకాసి గాలులు గ్రామస్తులను ఉక్కిరి బిక్కిరి చేశాయి. రాకాసి గాలులతో ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పై గ్రామాల్లో కళ్ళల్లో ఉన్న మిర్చి పూర్తిగా తడవ దంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాకాసి గాలులతో నష్టపోయిన కుటుంబాలకు, రైతులకు ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**తెనాలి మే21(ప్రభాతవార్త):** భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ఆద్యుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. గురువారం మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా తెనాలి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ ఒక ప్రధానమంత్రి కి మనవడిగా మరొక ప్రధానికి కొడుకుగా తను కూడా ప్రధానమంత్రిగా ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసే భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి పరిచయం చేయడమే కాకుండా కంప్యూటర్లను కూడా



దేశానికి పరిచయం చేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆనాడు ఆయన తీసుకువచ్చిన కంప్యూటర్లు నేడు దేశాన్ని శాసిస్తున్నాయని దేశ ప్రధానిగా యువతకి 18 సంవత్సరాలకి ఓటు హక్కు కల్పించడంలోనూ అలాగే రాజ్యాంగబద్ధ పదవుల్లో మహిళలకి 33.3 రిజర్వేషన్లు కల్పించాలని బిల్లును ప్రతిపాదించింది రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడైనని డాక్టర్ సాంబశివుడు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి 50 సంవత్సరాల తన పాలనలో అన్ని రంగాల్లో ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టడానికి తన వంతు కృషి చేసిందని నేడు ప్రాంతీయ పార్టీలు దేశంలో విపరీత పోకడలతో ఎన్నికల్లో డబ్బు సంస్కృతిని ప్రవేశపెట్టి లబ్ధి పొందుతున్నాయని కానీ కాంగ్రెస్ పార్టీ ఈనాటికి ప్రజల మద్దతుతోనే ఎన్నికలను ఎదుర్కొంటుందని అదే విధంగా రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో రాష్ట్రంలో గానీ కేంద్రంలో గాని కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగసూర్య శశిధర్ రావు,మాజీ తెనాలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోలా శంకర్,పి శివకుమార్, పి స్టీవెన్ బాబు, భీమా రమేష్,కే కోటేశ్వరరావు, అఖిల్, కే వీరాస్వామి, కే కార్తీక్ బాబు,బి శ్రీను, ఎన్ మల్లిఖార్జున రావు తదితరులు

## ఘనంగా మాసోత్సవ వేడుకలు

**పెదనందిపాడు మే 21 (ప్రభాతవార్త)** పెదనందిపాడు లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామచంద్రుడు జన్మించిన పునర్వస నక్షత్రం



మాసోత్స వాల లో భాగంగా గురువారం అర్చక స్వాములు వేదాంతం వెంకట తిరుమల శేష సాయి. బృందావనం విజయ కుమారులు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు తిరుమంజనం కార్యక్రమాలు లావు సుబ్బారావు పార్వతీ దంపతులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం దాతలు పోలేరమ్మ భక్త సమాజం మరియు కమిటీ వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు వెలినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## భానుడి భగభగ... రహదారులన్నీ నిర్మానుష్యం..

**వట్టిచెరుకూరు, మే 21, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీల సెల్సియస్ ఉండటంతో ఎండ తీవ్రతను తట్టుకోలేక ప్రజలు అల్లాడిపోయారు. ఉదయం ఎనిమిది గంటల నుండే ఎండ తీవ్రత అధికంగా ఉండి, పది గంటల నుండి వడగాడ్పులు మొదలవ్వడం, మధ్యాహ్న సమయానికి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు గరిష్ఠస్థాయికి చేరుకోవడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాలేకపోయారు. ఉదయం పది గంటల లోపే పనులు ముగించుకుని ఇళ్లకే పరిమితం అయ్యారు. ఒకవేళ అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు



తీసుకుని ప్రయాణాలు కొనసాగించారు. రానున్న మూడు నుండి ఐదు రోజులు కూడా వడగాడ్పులు వీసే అవకాశం ఉండటంతో జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే హడలిపోతుండడంతో రహదారులన్ని నిర్మానుష్యంగా మారాయి. ఒక్కపక్క ఉక్కపోత, మరో పక్క అధిక ఉష్ణోగ్రతలతో వృద్ధులు, చిన్నారులు, బాలింతలు మరింత ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇలాంటి సమయంలో తేలికపాటి వర్షాలు పడితే వాతావరణం చల్లబడుతుందని వేసవి నుండి కొంత ఉపశమనం పొందవచ్చునని మండల ప్రజానీకం భావిస్తుంది.

## బాధ్యతగా పనిచేయండి...సమస్యలు రాకుండా చూసుకోండి

### -మండల ప్రత్యేక అధికారి అభినవ్

**కొల్లిపర,మే 21 ప్రభాతవార్త:** అధికారులు భాధ్యతగా పనిచేసి ప్రజల నుండి సమస్యలు రాకుండా చూచు కోవాలని మండల ప్రత్యేక అధికారి అభినవ్ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహాశీల్దార్ సిద్దార్ధ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభినవ్ మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని చెబుతూ వెంటనే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామాభివృద్ధి..పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ,డిప్యూటి ఎంపీడీవోలు భార్గవ్,దానయ్య,పరిపాలనాధికారి కిషోర్‌కుమార్,మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశం

### -తహాశీల్దార్ సిద్దార్ధ

**కొల్లిపర,మే 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కారమే గ్రామసభల ముఖ్య ఉద్దేశమని తహాశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ అన్నారు.గురువారం మండల పరిధిలోని చివలూరు సచి వాలయంలో రెవిన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ గ్రామ సభలలో భూస వ ు స్య లు సత్వరమే పరిష్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి, ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ వంశీకృష్ణ,మండల సర్వేయర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు రావచ్చు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడిఓ

**కొల్లిపర,మే 21 ప్రభాతవార్త:** ఎండలు మండుతున్నాయని 45 నుండి 50 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు రావచ్చుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ హెచ్చరించారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు.మండల వైద్యాధికారి నేహ మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు.నిల్వ ఆహార పదార్థాలు..మసాలాతో కూడిన ఆహారం ముట్టుకోవద్దన్నారు.నీరు ఎక్కువుగా తీసుకోవాలని చెబుతూ వైద్యుల సలహాలు పాటించాలని స్పష్టం చేసారు.చిన్నపిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్,ఏపిఓ వెంకయ్య తదితరులు ఉన్నారు.



